ఎక్కడికక్కడే అడ్డగింత

- నిరుద్యోగ మార్చ్ నేపథ్యంలో విద్యార్థి సంఘాల నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ, జూలై 5: జాబ్ క్యాలెండర్ ప్రకటించకుండా, గ్రూప్-2, 3 నోటిఫికేషన్‌లో ఉద్యోగాల సంఖ్య పెంచాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులు, వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం టీజీపీఎస్సీ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ సేనథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఆయా సంఘాల నాయకులను హైదరాబాద్‌కు వెళ్లకుండా అరెస్ట్ చేశారు.

- దామరచర్ల : వాడపల్లి పోలీసులు ముందస్తుగా సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్ ప్రకాశ్‌నాయక్‌తో పాటుగా టీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు రూపావత్ దత్తూనాయక్, మాజీ ఎంపీటీసీ వీరూనాయక్, గిరిజన సంఘం నాయకుడు వినోద్‌నాయక్‌లతో పాటుగా బీజేవైఎం నాయకులు నిమ్మల విజయ్, కృష్ణంరాజును ఇంటి వద్ద అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.
- కట్టంగూర్ :నిరుద్యోగ యువత చేపట్టిన నిరుద్యోగ మార్చ్ సందర్భంగా గురువారం నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో బీజేపీ, బీజేవైఎం, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. కట్టంగూర్‌లో బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడే గోలి ప్రభాకర్, రామన్నపేటలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, నార్కట్‌పల్లి, నకిరేకల్, కేతేపల్లి, చిట్యాలలో బీజేపీ, బీజేవైఎం, ఎస్ఎఫ్ఐ, మహాత్మాగాంధీ యూనివర్సిటీ నాయకులు పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని విడుదల చేశారు.
- కొండమల్లేపల్లి : నిరుద్యోగుల మార్చ్‌కు వెళ్తున్న విద్యార్థి సంఘం నాయకులకు శుక్రవారం పోలీసులు మందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టు అయిన వారు బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు రమావత్ తులసీరాం, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్‌నాయక్, బీజేవైఎం నాయకులు కొత్త అఖిల్, కొటేశ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.
- శాలిగౌరారం : నిరుద్యోగ ర్యాలీ చేపట్టనున్న నేపథ్యంలో శుక్రవారం మండలంలోని బీజేపీ నాయకులను శాలిగౌరారం పోలీస్‌లు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో తోట వినోద్‌కుమార్, నిమ్మల సురేశ్‌గౌడ్, పోతుగంటి సైదులు, నరేశ్‌కుమార్, చాడ శ్యాంసుందర్‌రెడ్డి, గంట యాదగిరి ఉన్నారు.

శాలిగౌరారంలో అరెస్ట్ అయిన బీజేపీ నాయకులు

తిరుమలగిరి(సాగర్) లో పోలీసుల అదుపులో ఉన్న నిరుద్యోగులు

దామరచర్ల : వాడపల్లి పోలీస్‌స్టేషన్‌లో అరెస్ట్ అయిన నాయకులు

కట్టంగూర్‌లో..

పార్లమెంట్ అభ్యర్థుల ఎన్నికల వ్యయ నిర్ధారణ పూర్తి

కల్యాణ్ కుమార్ దాస్‌కు పుష్పగుచ్ఛం అందించి వీడ్కోలు పలుకుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

నల్లగొండ, జూలై 5 : పార్లమెంటు ఎన్నికలలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాకు నియమించబడిన 2012 ఐఆర్ఎస్ బ్యాచ్ అధికారి కల్యాణ్ కుమార్ దాస్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల వ్యయం నిర్ధారించి శుక్రవారం ఎన్నికల సంఘానికి నివేదించారు. నివేదికల సమర్పణ నిమిత్తం గత నెల 27న ఆయన జిల్లాకు రాగా గురువారం అభ్యర్థుల తుది లెక్కలను కేంద్ర ఎన్నికల సంఘానికి శుక్రవారం సమర్పించి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో కలెక్టర్ నారాయణ రెడ్డి ఆయనకు వీడ్కోలు పలికి శాలువా, మొమెంటోలతో సత్కరించారు. పార్లమెంటు ఎన్నికల్లో వ్యయ పరిశీలకులుగా జిల్లాకు సేవలందించినందుకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతీలాల్, ఎన్నికల విభాగం డీటీ విజయ్, సహాయ ఎన్నికల అధికారి సురేశ్ ఉన్నారు.

ట్రాన్స్ జెండర్లకు సర్టిఫికెట్ల ప్రదానం

స్వయం ఉపాధి శిక్షణ తరగతులు ముగించుకున్న 26 మంది ట్రాన్స్ జెండర్లకు కలెక్టర్ నారాయణ రెడ్డి శుక్రవారం కలెక్టరేట్‌లో సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి నైపుణ్య శిక్షణ అవకాశాలను పెంపొందించడం కోసం నేషనల్ ఇన్స్టిట్యూషన్ ఫర్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ వారి సహకారంతో ప్రభుత్వం సుమారుగా రూ.10 లక్షలు వెచ్చించి ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం కోసం వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ ఇచ్చి ప్రోత్సహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని సక్కుబాయి, అదనపు జిల్లా సంక్షేమ అధికారి వేణు, అధికారులు మునగాల నాగిరెడ్డి, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు

సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలి

నీలగిరి : ప్రభుత్వ అసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని కలెక్టర్ నారాయణరెడ్డి కోరారు. జిల్లా కేంద్రం సమీపంలోన్న పానగల్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని మందులు, అటెండెన్స్ రిజిస్టర్, సౌకర్యాలను, ఔట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్, వార్డులను ఆయన పరిశీలించారు. ఆస్పత్రి ముందు ఓపెన్ డ్రైనేజ్ వల్ల వర్షాకాలంలో నీరు చేరి ఆసుపత్రిలో ఇబ్బంది కలుగుతున్నదని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, తక్షణమే చర్యలు తీసుకొని నీరు చెరకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రికి వచ్చిన గర్భిణులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, ఆసుపత్రి వైద్యాధికారి రూపిక, కో-ఆర్డినేటర్ భిక్షం తదితరులు ఉన్నారు .

నిరుద్యోగుల సమస్య పరిష్కరించాలని ధర్నా

రామగిరి, జూలై 5: రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం, నిరుద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వంగూరి రాఖీ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని 100 రోజులుగా ఉద్యమం చేస్తుంటే కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం దారుణమన్నారు. నిరుద్యోగులకు న్యాయం చేయకుంటే భవిష్యత్తులో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆ పదవిలో కొనసాగడం కష్టమేన్నారు. వెంటనే గ్రూప్-1 మెయిన్స్ కీ 1:50 కాకుండా 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలని, ఎన్నికలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రూప్-2 లో 783పోస్టులను 2,000 కి పెంచాలని, గ్రూప్-3 1,365 పోస్టులను 3,000లకు పెంచాలని, డీఎస్సీ, గ్రూప్ పరీక్షల మధ్య వారం కూడా వ్యవధి లేక నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత డీఎస్సీ వాయిదా వేసి అందరికీఅవకాశం కల్పించేలా మెగా డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ధర్నాలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, గోలి మధుసూదన్ రెడ్డి , ఆయా సంఘాల నాయకులు దుబ్బాక సాయి, లోహిత్ రెడ్డి , బొమ్మిడి శ్రీకాంత్, శాంతి స్వరూప్, ఉంగరాల ప్రశాంత్, దేవి పాల్గొన్నారు.

ఏరియా దవాఖానలో వసతుల కల్పనకు కృషి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

ఆసుపత్రి పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జూలై 5: పట్టణంలోని ఏరియా దవాఖానలో రోగులకు అవసరమైన వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని శుక్రవారం ఆయన సందర్శించారు. డయాలసిస్ హాల్‌ను పరిశీలించి ప్రస్తుతం ఉన్న ఐదు మిషనరీస్‌తోపాటు మరో ఐదు కొత్త మిషనరీస్ మంజూరు చేయించినట్లు తెలిపారు. అనంతరం ఆసుపత్రిలోని జనరల్ వార్డ్, గర్భిణులు వార్డులను సందర్శించి అక్కడి సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యులు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ సమరద్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

బొగ్గు గనుల వేలం ఆపాలంటూ కలెక్టరేట్ ఎదుట ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం, సీపీఐఎంఎల్, సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీల నాయకులు

బొడ్రాయిబజార్, జూలై 5 : బొగ్గు గనుల వేలాన్ని ఆపాలని, నీట్ పరీక్షలను వెంటనే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్, సీపీఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా శుక్రవారం సీపీఎం, న్యూడెమోక్రసీ, సీపీఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలొ బొగ్గు గనుల వేలాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో ఆయా పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, కోట గోపి, జిల్లపల్లి నర్సింహారావు, వేల్పుల వెంకన్న, దండ వెంకట్‌రెడ్డి, మేకనబోయిన శేఖర్, వీరబోయిన రవి పాల్గొన్నారు.

పార్టీ విస్తరణకు నడుం బిగించాలి : సీపీఐ

బొడ్రాయిబజార్, జూలై 5 : జిల్లా వ్యాప్తంగా సీపీఐ పార్టీ విస్తరణకు, ప్రజా సంఘాల నిర్మాణానికి శ్రేణులు ఉద్యమించాలని ఆ పార్టీ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. స్థానిక ధర్మభిక్షం భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన పార్టీ కార్యవర్గ, కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్, చంద్రశేకర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్‌రావు, నారాయణ రెడ్డి, యాదగిరి, ధనుంజయనాయుడు, ఎల్లావుల రాములు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా నరేశ్‌గౌడ్

నాగారం, జూలై 5 : తుంగతుర్తి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మండలంలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన సుదగోని నరేశ్‌గౌడ్‌ను నియమిస్తూ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య శుక్రవారం నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా నరేశ్‌గౌడ్ మాట్లాడుతూ సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తానని తనపై నమ్మకం ఉంచిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్యయాదవ్, నీలం వెంకటేశ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME

★I, ALGUBELLI RAJASHEKHAR REDDY, S/o. Ashok Reddy, R/o. Madhava Yadavally (V), Narketpally (M), Nalgonda Dist. My Surname and name is Alugubelli Rajashekhar Reddy as per my Aadhar Card and Bank Pass Book. But my Surname and name is **Alugubelly Rajashekar** as per my school records. Above two names are belongs to my names only. [TT-NLG]

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899. NT-325758

PLOT FOR SALE

★నల్లగొండలో కలెక్టరేట్ దగ్గర డైట్ కాలేజ్ ఎదురుగా 282 గజాల కమర్షియల్ ప్లాటు అమ్మబడును. సంప్రదించగలరు. సెల్: 9912738000, 7780727743. NT-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు బాగెలేనా సమాచారం కావాలి మరిలేకపోతే మాకు "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలపూడ : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777106 | తుంగతుర్తి : 9182777638

దివ్యాంగుల పింఛన్ రూ. 6 వేలకు పెంచాలని ఆందోళన

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్ నేతలు

నల్లగొండ, జూలై 5: కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల్లో భాగంగా దివ్యాంగులకు రూ. 6వేల పెన్షన్ పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడి హోదాలో తాము అధికారంలోకి వస్తే వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులకు రూ.4వేల పెన్షన్, దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ అధికారంలోకి రాగానే డిసెంబర్ నుంచి అమలు చేస్తామని హామీ ఇవ్వడంతో పాటు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం డిసెంబర్ నుంచి పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలని, దివ్యాంగుల హక్కు చట్టం 2016 పూర్తిస్థాయిలో అమలు చేస్తూ వికలాంగుల రోస్టర్ పాయింట్‌ను పదికి తగ్గించి వికలాంగుల సంక్షేమ శాఖను స్వతంత్ర శాఖగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతర కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెరిక శ్రీనివాసులు, కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందె రాంబాబు, ఎమ్మార్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం, శ్రీరామదాస్ వెంకటాచారి, కొమ్ము హరికుమార్, చైతన్య రెడ్డి, జలేంధర్, తరి ఏడుకొండలు, మాసారం వెంకన్న, చింత శివశంకర్, వీరబోయిన సైదులు యాదవ్, తగుల వెంకన్న, నక్క సైదులు, చిర్రబోయిన యాదయ్య, మునియా నాయక్. జంగాల బ్రహ్మం, సిద్ధవాలి, వేముల అంజి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పాటు పడాలి

- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు
- పదవీ విరమణ పొందిన ప్రజాప్రతినిధులకు సన్మానం


ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, జూలై 5 : ప్రజాసేవ చేసేందుకు పదవులు అవసరం లేదని, పదవి విరమణ పొందిన వారు అహర్నిశలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సూచించారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పదవీకాలం పూర్తి చేసుకున్న ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, జడ్పీ, మండల కోఆప్షన్ సభ్యులకు ఆత్మీయ సన్మానం నిర్వహించి ఆయన మాట్లాడారు. పదవీకాలం పూర్తి చేసుకున్న ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ పాలనలో తండాలను గ్రామపంచాయతీలుగా చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్న విషయాన్ని ప్రజల్లోకి కార్యకర్తలు బలంగతా తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, మాజీ ఎంపీపీలు నూకల సరళహన్మంతరెడ్డి, పోకల శ్రీవిద్య, బాలాజీనాయక్, జడ్పీటీసీలు లలితహాతీరాంనాయక్, సేవ్యానాయక్, పార్టీ మండలాధ్యక్షులు పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదులుయాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, చిర్ర మల్లయ్యయాదవ్, చిట్టిబాబునాయక్, శ్రీనివాస్‌రెడ్డి, కోటిరెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శ

మిర్యాలగూడ మండలంలోని బాదలాపురం గ్రామానికి చెందిన నల్లమేకల శాంతమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు శాంతమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, పీఏసీఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, మాజీ సర్పంచ్ పంతంగి శోభారాణీ సైదులు, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, రాము, నల్లమేకల వెంకులు, చిన్న మదార్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల, జూలై 5 : పట్టణంలో నేడు విద్యుత్ సరఫరాలో అతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ పందిరి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాన్ పహాడ్ రోడ్డు విస్తరణలో భాగంగా నేరేడుచర్ల టౌన్-1 ఫీడర్ పరిధిలోని రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ ఫార్మర్ల మార్పు పనులు జరుగుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

రైతులకు విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించాలి : సీపీఐ

గరిడేపల్లి, జూలై 5 : వానకాలం సీజన్ ప్రారంభమవడంతో రైతులకు అవసరయ్యే విత్తనాలు, ఎరువులను ప్రభుత్వం సబ్సీడీపై అందించాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సుధాకర్‌రెడ్డి, అంజిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు బీమాపై అవగాహన కల్పించాలి : బుచ్చయ్యగౌడ్

నూతనకల్, జూలై 5 : కల్లు గీత కార్మికులకు అందిస్తున్న బీమాపై ప్రభుత్వం అవగాహన కల్పించాలని గౌడ జన హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బిక్కి బుచ్చయ్యగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గీత కార్మికులకు ఈ ప్రక్రియ గురించి పూర్తిగా తెలియదని, అవగాహన కల్పిస్తే సద్వినియోగం చేసుకుంటారన్నారు. నాయకులు మల్లయ్య, రామచంద్రు, ఉప్పులయ్య, శేఖర్, రమేశ్, నాగలింగం, వీరేశం తదితరులున్నారు.

విద్యుత్ షాక్‌తో రెండు బర్రెలు మృతి

హుజూర్‌నగర్‌రూరల్ , జూలై 5 : మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన రాగం నాగయ్యకు చెందిన రెండు బర్రెలు మేత కోసం మాచవరం పొలాల వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె వద్దకు వెళ్లగా విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాయి. వాటి విలువ రూ.లక్ష వరకు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

రైతాంగ సమస్యలను పరిష్కరించాలి : ఐఎఫ్‌టీయూ

నూతనకల్, జూలై 5 : ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతాంగానికి సరిపడా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించాలన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కమిటి సభ్యుడు సుంకిరెడ్డి శ్రీనువాస్‌రెడ్డి, నాయకులు దగ్గుల మల్లయ్య, జటంగి వీరమల్లు, గడ్డం పాపయ్య, సవనయ్య, దేవేందర్, వెంకన్న ఉన్నారు.

మండల ప్రత్యేకాధికారిగా డీఈఓ అశోక్

బాధ్యతలు స్వీకరిస్తున్న డీఈఓ అశోక్

నాగారం, జూలై 5 : మండల ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం జూలై 3న ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలనలో భాగంగా సూర్యాపేట జిల్లా విద్యాధికారి అశోక్‌కుమార్ నాగారం మండల ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో గ్రామస్థాయి ప్రత్యేకాధికారులను సమన్వయ పర్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ దార శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

ధరణిలో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

- ఆర్డీఓ వేణు మాధవరావు

మోడల్ స్కూల్‌లో పరిసరాలను పరిశీలిస్తున్న ఆర్డీఓ వేణు మాధవరావు

ఆత్మకూర్.ఎస్, జూలై 5 : ధరణిలో పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీఓ వేణు మాధవరావు అన్నారు. ఆత్మకూర్.ఎస్ తాసీల్దార్ కార్యాలయం, మోడల్ స్కూల్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాసీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అనంతరం మోడల్ స్కూల్లో పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ వినోద్‌కుమార్, డీటీ హరిశ్చంద్రప్రసాద్, ఆర్ఐ రమేశ్, ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

నడిగూడెం, జూలై 5 : మండలంలోని జడ్పీహెచ్ఎస్‌లో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదుగడానికి ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు సామినేని శ్రీనివాస్‌రావు, సుబ్రహ్మణ్యం, గడ్డం వెంకటేశ్వర్లు, బత్తిని శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు శోభన్‌బాబు, మిరాజుద్దీన్, మౌలానా, కత్తి వెంకటేశ్వర్లు, అహల్యాదేవీ, పర్వతాలు, లలిత పాల్గొన్నారు.

సాగర్ కాల్వలో ట్రాక్టర్ పల్టీ.. వ్యక్తి మృతి